# అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షణిక్ మహా సంఘ్
# (ABRSM)

దేశంలోని అన్ని రాష్ట్రాలలోని విధ్యార్ధులలో దేశభక్తి, జాతీయ భావన పెంపొందిస్తూ మన సంస్కృతి పట్ల గౌరవం, మన మాతృభూమి పట్ల మమతానురాగాలను, మన సమాజం యెడల సేవాభావం, మన జాతి పట్ల స్వాభిమానం జాగృతమయ్యే విధంగా విధ్యార్ధుల్లో శారీరక, మానసిక, బౌద్ధిక, ఆధ్యాత్మిక వికాసం కలిగించి వారిని పరిపూర్ణ మానవునిగా తయారు చేసేందుకు అవసరమైన "జాతీయ విద్యా విధానం" రూపొందించబడాలన్న ఏకైక లక్ష్యంతో పని చేసే భావ సారూప్య సంఘాల సమూహమే "అఖిల భారతీయ
రాష్ట్రీయ శైక్షణిక్ మహా సంఘ్ (ABRSM )

## (**ABRSM** ) లక్ష్యాలు

1.దేశవ్యాప్తంగా ఒకే జాతీయ విద్యా విధానం ఉండాలి.

2.దేశవ్యాప్తంగా పని చేస్తున్న ఉపాధ్యాయులందరికి ఒకే విధమైన వేతన స్కేళ్ళు, ఒకే విధమైన సర్వీసు నిబంధనలు ఉండాలి.

3.జాతీయ ఆదాయంలో విద్యకు 6 % నిధులు కేటాయించాలి.